
# స్టేషన్ చిన్నబోయింది



ఉదయం ఏడు గంటలు.

రైలు రాకను సూచిస్తూ మొదటిగంట మ్రోగింది.

రైలు రాకకోసం ఎదురుచూస్తున్న ప్రయాణీకులందరూ తమతమ సామాన్లు మరో మారు సర్దుకున్నారు.

గుంతకల్ గుంటూరు రైల్వే లైను మీద వున్న ఆ స్టేషను మరీ అంత చిన్నది- ఏమంత పెద్దది కూడా కాదు. నలభై మైళ్ళుగా వ్యాపించిన నల్లమల కొండలు ఆ స్టేషన్‌తో ఆఖరవుతాయి. ఆ స్టేషన్‌లో రైలు ఎక్కే ప్రయాణీకులలో, బ్రతుకు తెరువు కోసం అక్కడికి పదిహేను మైళ్ళ దూరంలో వున్న పట్నానికి నిత్యం పోయి వచ్చేవారే ఎక్కువ. కొండలోని వంటచెరకు, పచ్చిగడ్డి సేకరించి మోపులుగా కట్టి రైలెక్కి పట్నంపోయి అమ్ముకునేవారు, పాలు పెరుగు తీసుకపోయి అమ్ముకునేవారు, సీజన్ టిక్కెట్ల పై పట్నంలోని కాలేజీకి పోయే విద్యార్థులు— యిలా నిత్య ప్రయాణీకులే ఎక్కువ. ఎందరికో టిక్కెట్లు వున్నా, ఏ టిక్కెట్లు లేనివారు సహితం వుండక పోరు.

రెండో గంట మ్రోగింది.

సిగ్నల్ రెక్క వాలింది.

కొన్ని క్షణాల తర్వాత రైలు భారంగా బరువుగా వచ్చి ప్లాట్‌ఫారం మీద ఆగింది. ఇంతదాక నిశ్శబ్దంగా - నిర్జనంగా వున్న స్టేషన్ నిండా కావలసినంత సంరంభం.

ప్రయాణీకులు ఆతురతతో నాయర్ క్యాంటీన్ వైపు నడక సాగిస్తున్నారు. అప్పటికే రిఫ్రెష్‌మెంట్స్ స్టాలువద్ద జనం నిండిపోయ్యారు. ఒకరి వెనుకగా ఒకరు — కాళ్ళు తొక్కుతూ జనం త్రొక్కిసలాట. రైలు యింకా చాలసేపు ఆపే ఏర్పాటున్నప్పటికీ, కొందరు అదుర్దాగా వెళ్ళిపోతుందేమోనన్న అనుమానంతో రైలు వైపే ఒక కన్నేసి వుంచారు.

నాయర్ చేతులు రైలు చక్రాల్లా చకచక కదులుతున్నాయి. చెవులు ప్యాసింజర్ల ఆర్డర్లు వింటున్నాయి. చేతులు ఇడ్లీ, వడ, ఉప్మా, పూరీలు అందిస్తున్నాయి. మెదడు చిల్లర డబ్బులు లెక్క పెట్టి యిస్తోంది. యంత్రంలాగ పని చేస్తున్నాడు. మరో ప్రక్కన నాయర్ దగ్గర పని చేసే రామేశం కాఫీలు యిస్తున్నాడు. టిఫిన్ ప్లేట్లతో నెట్టుకొని జనాల్ని తోసుకుంటూ వెనక్కు వస్తున్నారు కొందరు— ఖాళీని వెంటనే భర్తీ చేస్తున్నవారు మరి కొందరు. నాయర్, రామేశం ఇంక స్పీడుగా అందిస్తున్నారు.

గంట గణ గణ మ్రోగింది.

ఇంతవరకు అక్కడున్న కట్టెలమోపులు, గడ్డిమోపులు రైల్లోకి సర్దుకున్నాయి అనధికారికంగా, పాలు — పెరుగు గంపలు కూడా.

గార్డు విజిలు వేశాడు. రైలు భారంగా బరువుగా బయలు దేరింది. స్టేషన్‌లో క్రమంగా నిశ్శబ్దం ఆవరించింది.

నాయర్ డబ్బులు లెక్క పెట్టుకుంటున్నాడు. రామేశం కాఫీ కప్పుల్ని సర్దుకుంటు న్నాడు మాట [illegible] నాయర్ కళ్ళు ఒక్క క్షణకాలం [illegible] వచ్చే నిరాశ ఆవరించింది [illegible] వేసుకున్నాడు. "రామేశం! నంద్యాల పాసింజర్ వచ్చే వేళకు వస్తాను. అందాక బేరాలు చూసుకుంటూ వుండు." తల వంచుకుని మెల్లిగా పోతూవున్న నాయర్ని గేటు దాటే దాక చూసి తన పనిలో లీనమై పోయాడు రామేశం.

నాయర్ వుంటున్న యిల్లు స్టేషన్‌కు చాల దగ్గరే. మొదట్లో— దాదాపు ఎనిమిదేళ్ళ క్రితం ఈ వూరు వచ్చినపుడు చిన్న పూరిపాకలో కాపురమున్నాడు. కాలం కలిసొచ్చి ఈ అద్దె యింట్లోకి మారాడు.

ఇల్లు ఏమంత కొత్తది కాకున్నా విశాలంగా వున్న పెంకుటిల్లు.

వసారాలో వున్న మంచం వాల్చుకొని అడ్డంగా పడుకున్నాడు మనసంతా చిదరగా చికాకుగా వుంది. నాయర్ కళ్ళు అనుకోకుండా గోడమీదవున్న క్యాలండర్ మీద పడ్డాయి 26వ తేది "అంటే యింక నాలుగు రోజులే వున్నమాట" రాబోయే ఒకటవ తారీకును తలుచుకుంటేనే నాయర్ గుండెలు బలంగా కొట్టుకోవటం ప్రారంభించాయి. ఆ రోజు నుండి నాయర్ జీవితంలో చీకటి దశ మళ్ళీ ఆరంభం కాబోతోంది

రాబోయే ఒకటవ తారీఖునుండి, ఏడు గంటలకు ఈ వూరికి వచ్చే ప్యాసింజరు బండి ఎక్స్‌ప్రెస్ కాబోతుందన్న వార్త నెలరోజుల క్రితమే అధికారికంగా వెలువడింది అంటే ఆ రోజు నుండి ఆ బండి ఈ స్టేషన్‌లో ఆగదన్నమాట ఆ వార్త వెలువడినప్పుడు నుండి నాయర్ మనస్సు మనస్సులో లేదు నాయర్ స్టాలు ఆ బండి వేళలో తప్ప, మిగతా రోజంతా కలిసినా ఓ యిరవై రూపాయలకు మించి జరుగదు. "ఉదయం బండే ఆగకపోతే- పోతే..." నాయర్ అంతకు మించి ఆలోచించలేకపోతున్నాడు ఆ ఆలోచన అంటేనే గుండెల్లో భయం—

నాయర్ కళ్ళముందు గతం కదలాడింది.

జీవితకాలంలో ఒక మనిషి ఎన్ని కష్టాలు పడడానికి ఆస్కారముందో నాయర్ అన్ని కష్టాలు పడ్డాడు. బ్రతుకు తెరువు కోసం ఎన్నెన్ని మార్గాలో త్రొక్కాడు ఏదీ పట్టెడన్నం పెట్టలేదు నాల్గు సంవత్సరాల నుండి ఈ స్టాలు పుణ్యమా అని కుటుంబానికి యింత గంజి పెట్టగలుగుతున్నాడు.

క్యాలండర్ ప్రక్కనున్న ఫోటోకేసి తదేకంగా చూశాడు. అది యింట్లోంచి పారిపోయిన నాయర్ పన్నెండేళ్ళ కొడుకు ఫోటో. ఏడవతరగతిలో కొత్త పుస్తకాలు కొని యివ్వనందుకు యింట్లోంచి పారిపోయిన నాయర్ కొడుకు ఫోటో ఆరోజుల్లో కొడుకు చిన్నారి కోర్కె కూడ తీర్చే స్థితిలో లేడు నాయర్. వాడు కాక నాయర్ కు యింకా యిద్దరు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు. పెండ్లి కెదిగిన పెద్ద కూతురు గుండెల మీద కుంపటిలా వుంది.

# స్టేషన్ చిన్నబోయింది

"నాయర్ వున్నాడటమ్మా యింట్లో" అంటూ ప్రవేశించాడు రాజన్న లోపలికి. రాజన్న పిలుపుతో నాయర్ ఊహలు తెగిపోయి వాస్తవ లోకంలో పడ్డాడు

"రా రాజన్నా రా యిలా కూర్చో" — మంచంలో లేచి కూర్చుని సర్దుకుంటూ స్థలమిచ్చాడు

"ఏమిటి విశేషాలు" రాజన్న అడగబోయే విషయం నాయర్‌కు తెలిసినా కుతూహలంగా ప్రశ్నించాడు

"విశేషాలేమున్నాయి - రేపు అబ్బాయి చదువెలా అన్నదే నా బెంగ ఒకటో తారీఖు బండి సంగతి మళ్ళీ ఏమైనా తెలిసిందా — నీ మాట కాదనలేక వాడ్ని పట్నం కాలేజిలో చేర్పించి-" రాజన్న ఆదుర్దాలో, ఆరోపణలో అర్థం లేకపోలేదు

ఒంటెద్దు బండిమీద బాడుగకు కట్టెలు తోలటం రాజన్న వృత్తి. కొడుకుని, ఎన్ని కష్టాలు పడ్డా సరే పది దాకా చదివించాడు రాజన్న వాడు పది పాసైన వెంటనే — రాజన్న వద్దంటున్నా వినక నాయర్ రాజన్న కొడుకును కాలేజిలో చేర్పించి, సీజను టిక్కెట్టు కూడా యిప్పించాడు. ఉదయం బండిలో అన్నం తీసుకొనిపోయి సాయంకాలం బండిలో తిరిగి వస్తాడు అక్కడే పట్నంలోవుండి పిల్లవాన్ని చదివించే స్తోమత లేదు రాజన్నకి. ఇప్పుడు ఆ పిల్లవాని చదువు సగంలోవుంది రేపు ఒకటి నుండి ఈ బండి ఆగకపోతే ఎలా? ఎలా??

"ఇంతవరకు యింక ఎలాటి సమాచారము రాలేదు రాజన్నా ఇవ్వాళో రేపో రావచ్చు —" నాయర్ బలహీనంగా జవాబిచ్చాడు నాయర్ రాజన్నల గొంతు విన్న సత్తెమ్మ నాయర్ యింట్లోకి వచ్చింది

"అయ్యో! రాజన్నన్నా నీ పరిస్థితి ఇలాగవుండే నా పరిస్థితి మరీ చావుగా వుంది రాబోయేది ఎండాకాలంకదా— పాలు పెరుగుకు పట్నంలో మాంచి గిరాకీవుంటుందని, ఆరు వందలు పోసి మొన్ననే ఓ పాడి పశువును కొన్నాను యిప్పుడు ఈ ముదనష్టపు బండి ఆగకపోతే, నేనూ నా బర్రె ఆ బండి కిందబడి చావాల్సిందేకదా రాజన్నన్నా-" సత్తెమ్మ తన బాధను వెళ్ళబోసుకుంది

ఆ మాటా ఈ మాటా మాట్లాడి రాజన్న సత్తెమ్మ వెళ్ళిపోయారు. వంటింట్లో నుండి గిన్నెల చప్పుడు వినవస్తోంది నాయర్ మళ్ళీ ఆలోచనల్లో పడిపోయ్యాడు "వ్యాపారం పడిపోతే ఈ వూళ్ళో బ్రతకటం కష్టం. మరైతే ఏ వూరు వెళ్ళాలి- ఏం చెయ్యాలి- యింత మందిమి ఎలా బ్రతకాలి."

"నాన్నా! అమ్మ రమ్మంటోంది"— చిన్నామ్మాయి పిలుపు. నాయర్ అకారణంగా ఆ పిల్లను కోప్పడ్డాడు. ఆ పాప ఏడుస్తూ లోపలకు పోయింది తన చేతకానితనానికి తనకే కోపమొచ్చింది అసహ్యమేసింది.

నాయర్ స్టేషన్‌వైపు బయలుదేరాడు.

దారిలో కట్టెలు మోపే సింహాద్రి ఎదురయ్యాడు

ఒకటోతారీఖునాటి బండి సంగతే అడిగాడు. తన గోడవంతా చెప్పుకున్నాడు.

# ఎండతో ఇటుకలు

ఆఫ్రికా, ఆసియా లాటిన్ అమెరికాలలోని చాలా దేశములలో నిర్మాణసామాగ్రి చాలా ఖరీదైనది ఇటుకల తయారీకోసం కావలసినంత బరకమన్ను లభిస్తుంది. కానీ ఇటుకలు తయారుచేయడమే కష్టం. అందువలన పశ్చిమ జర్మనీలోని డార్ట్‌మండ్ విశ్వవిద్యాలయము నందలి శాస్త్రజ్ఞులు ఇటుకలను చౌకగా నిర్మించడానికి ప్రత్యేక కొలిమి తయారు చేస్తున్నారు ఇందులో ఇటుకలను కాల్చడానికి సౌరశక్తిని ఉపయోగిస్తున్నారు ఇందులో మూడు మీటర్ల వ్యాసము కలిగిన పుటాకార దర్పణముల పై పరావర్తనం చెందేవిధంగా అమరుస్తారు. రెండవ రకం దర్పణములనుండి ఈ సూర్య కిరణములు మరల పరావర్తనం చెంది కొలిమిలో కేంద్రీకరింపబడతాయి. అందువలన కొలిమిలో సుమారు ఏడు వందల డిగ్రీలు సెల్సియస్ వుష్ణోగ్రత లభిస్తుంది ఈ ఉష్ణోగ్రత వద్ద తయారయే ఇటుకలు ఎక్కువ నాణ్యతను కలిగి ఉంటాయి. ఈ విధానాన్ని యీ సంవత్సరం స్పెయిన్‌లోనూ తరువాత మిగిలిన దేశములలోను పరిశీలిస్తారు.

## అప్పు లభించును

రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, గ్రామములు, షాపులు, పారిశ్రామిక యూనిట్స్, మిల్లులు, థియేటరు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ బ్యాంకుల హామీలపై లభించును. వ్రాయండి లేదా వేరుగా సంప్రదించండి.

**SUPREME CORPORATION (Bankers)**

F. 15, 'EVEREST' 7th Floor, Near Famous Cine Laboratory,
Tardeo Road, BOMBAY 400034, Phone : 385126.



ESTD 1959 Phone 440603

## VENUS TUTORIAL COLLEGE

59, ఉస్మాన్ రోడ్డు టి.నగరు, మద్రాసు-17.

### ఆంధ్రా మెట్రిక్యులేషన్ [ఇంగ్లీషు, తెలుగు మీడియంలు]

★ బాలికలకు ప్రత్యేక తరగతులు

★ ప్రతి వారం, ప్రతి నెల పరీక్షలు, ప్రోగ్రెస్ కార్డులు పంపబడును

వివరాలకు రు 2 లు M.O. పంపండి Classes from 4th June 1979

**Dr Y. RAMOJIRAO, M A, M.Ed Ph D, PRINCIPAL**



## ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్‌మార్కు కాబడిన

## A. S. బ్రాండ్ పప్పు నూనె
## మేషన్‌బ్రాండ్ నువ్వుల నూనె

ఊరగాయలను మెత్తబడనీయవు, బూజుపట్టనీయవు, చాలాకాలము నిల్వయుండును అమితముగ రుచిని కలుగజేయును.

16, 4, 2 కేజి డబ్బాలలో పేకింగ్ చేయబడుచున్నవి

ఇండియన్ గవర్నమెంటు వారి అగ్‌మార్కు సీలును గమనించ కోరుడు.

డిపోలు. ★ డా॥ ... స్ట్రీట్, తెనాలి ఫోన్ 150

★ 1—3 166, రాజా మొదలియార్ స్ట్రీట్, కలాసిగుడ, సికింద్రాబాద్, ఫోన్ 76160

బళ్లారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కూరద్దా, జంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజెంట్లు గలరు.

Manufacturers స్థాపితం : 1910

## అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట

ఇండియాలోకెల్ల పెద్ద అగ్ మార్కు జింజిలీ ఆయిలు పేకర్సు.



మంచి

* కవిత్వం

* విమర్శ

* కథలు

చదవాలంటే

## భారతి


## స్టేషన్ చిన్నబోయింది

నాయర్ ఏదో ఒకటి చెప్పి పంపేవాడు. నాయర్ ఎప్పుడూ స్టేషన్‌లో వుండేవాడు కాబట్టి అందరూ అతన్నే అడుగుతారు.

ఈ ఎక్స్‌ప్రెస్ వార్త వెలువడిన తర్వాత ఆ వూర్లో చాలా సంచలనం కలిగింది. ఆ స్టేషన్‌లో బండి ఆగకపోతే ఆవూరి ప్రజలు ఎన్ని యిబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందో అవన్నీ వివరించి, గ్రామస్థుల సంతకాలు సేకరించిన మహజరు, అటు రైల్వే అధికారులకు, ఇటు ప్రభుత్వ నాయకులకు ఎన్నో వెళ్ళాయి. స్థానిక నాయకులు ప్రజాఖర్చుల మీద రాజధానిదాకా కూడ వెళ్ళివచ్చారు. ఇంత జరిగినా ఏది నిశ్చితమైన అభయ హస్తాన్ని అందించలేదు పైవాళ్ళు "చూద్దాం-పరిశీలిద్దాం-" లాంటిమాటలు తప్ప.

నాయర్ స్టేషన్ చేరిన కాస్సేపటికి నంద్యాల ప్యాసింజరు ఆగింది. పదకొండు యాపాయలఅమ్మకాలు జరిగాయి. రామేశంతో మాట్లాడదామనుకున్న మాటల్ని విరమించి, నాల్గు మెతుకులు కొరికి మళ్ళీ వసారా మంచంలో అడ్డంగా పడుకున్నాడు నాయర్.

ఊరివాళ్ళందరి సమస్యకు నాయర్ సమస్యకు చాల పోలికలున్నా ఒక ప్రధాన భేదముంది. ఊరివాళ్ళకు ఉదయం బండి ఎక్స్‌ప్రెస్‌గా మారినా స్టేషన్‌లో ఒక్క క్షణమాగితే చాలు. కాని నాయర్ వ్యాపారానికి ఆ బండి ఆ ఒక్కక్షణం ఆగినా ఆగకున్నా వృధాయే.

బండిలో కూర్చున్న ప్రయాణీకులు బండి ప్రతి స్టేషనులో ఆగితే విసుక్కుంటారు.




## ఆత్మపరిశీలన

మానవజన్మ ఎత్తినవారిలో మంచి గుణాలతోపాటు చెడ్డ గుణాలుకూడా ఉంటాయి. మంచిగుణాలు ఎక్కువగా ఉన్నవారు ఉత్తములనీ, చెడు గుణాలు అధికంగా ఉన్నవారు అధములనీ పేరు పొందుతారు. కొందరికి తమలో ఉన్న చెడ్డగుణాలు కనిపించవు. ఇతరులలో మంచి గుణాలున్నా అవి దృగ్గోచరములుకాక నలుసంత చెడ్డగుణం ఉన్నా, అది ఎంతో పెద్దదిగనే కానవస్తుంది.

తనలో ఉన్న చెడ్డగుణాలేవో గ్రహించి, వాటిని పోగొట్టుకొనుటకు ప్రయత్నం చేసేవారు చాలా అరుదుగా ఉంటారు. కాని యితరులలో ఉన్న తప్పులను ఎంచడానికి మాత్రం వెనుతీయరు. ఇతరుల తప్పులను ఎంచడానికిముందు తన్ను తాను పరీక్షించుకోవాలి. "మనంఏమీతప్పుచేయలేదా?మనలో ఏమీ లోపాలు లేవా ?" అని. అలా ఆత్మను పరిశీలించుకుంటే తనకే తన యధార్థస్థితి తెలుస్తుంది. అలా తెలుసుకున్న పిమ్మట ఇతరుల తప్పులను ఎంచడానికి బుద్ధి పుట్టనే పుట్టదు.

ఇలా అందరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలనే భగవంతుని ఆదేశం. మానవుల చేష్టల మూలంగానే ఆయన ఈ విషయాన్ని అందరికీ బోధ చేస్తున్నాడు.

మనం యిత్రుల తప్పులను చూపేటప్పుడు ఆ వ్యక్తిని చూపుడు వేలితో చూపడం సహజం. మన ప్రయత్నం అక్కరలేకుండానే ఆ వ్రేలు అతన్ని చూపుతుంది. ఆ చూపుడు వ్రేలు ముందుకు నిటారుగా సాగినప్పుడు దానిని తర్వాత ఉన్న మూడు వ్రేళ్ళూ– అంటే మధ్య వ్రేలూ, ఉంగరపు వేలూ, చిటికెన వ్రేలున్నూ వెనక్కు ముడుచుకుంటాయి. అవి తననే చూపిస్తూ ఉంటాయన్న మాట! దీని అభిప్రాయం ఏమిటంటే –

"నీవు ఒక్కసారి యితరుల తప్పులను ఎంచినావంటే - అలా ఎంచే ముందు మూడుసార్లు ఆత్మ పరిశీలన చేసుకో" అని హెచ్చరించడమే ఆ ముడిచిన మూడు వ్రేళ్ళ అభిప్రాయమున్నూ.

ఈ విధంగా తన్ను తాను పరిశీలించుకుంటే తన తప్పులు తనకు బాగా అర్థమయి, వాటిని సరి దిద్దుకోవడానికి ఎంతో అవకాశం ఉంటుంది. అప్పుడు యితరుల తప్పులను లెక్కించే ఆలోచన ఉండనే ఉండదు.

పూజ్యులు శ్రీ సత్య సాయిబాబా ఒకప్పుడు ఆత్మ పరిశీలన ప్రాముఖ్యాన్ని పై ఉదాహరణతో చాలా చక్కగా వివరించారు.

ఏ సందర్భంలోనైనా సరే–తన్ను తాను పరిశీలించుకోవడం ఎంతో అవసరం!

---

కాని అదే బండి ఆగకుండా పయనిస్తే యిలా పుసూరుమనే ప్రాణాలు ఎన్నెన్నో పూరూర.

వీధిలో కలకలమయితే, ఆలోచనలతోనే కన్నుమూసిన నాయర్‌కు హఠాత్తుగా మెలుకువ వచ్చింది.

సాయంకాలం బండి దిగిన విద్యార్థులు– గోల గోలగా గట్టిగా మాట్లాడుకుంటున్నారు.

"ఒరే! మంచిగా మర్యాదగా చెపితే ఎవరు వినుకుంటార్రా ఈ రోజుల్లో. రేపు ఒకటిన ఎలా ఆపరో చూద్దాం. స్టూడెంట్స్ తడాఖా ఏమిటో చూపిద్దాం..." ఓవిద్యార్థి తీవ్రంగా మాట్లాడుతున్నాడు.

నాయర్ బయటకు తొంగి చూసి రాజన్న కొడుకును పిలిచాడు. "ఏంలేదు. ఇందాకా స్టేషన్ మాష్టరు చెప్పాడు– రేపు ఫస్టునుండి బండి ఆగదట. అధికారికంగా యివ్వాళే మెసేజి అందిందట–"

"అలాగా"– నాయర్ ముఖంలో కత్తివేటుకు నెత్తురుచుక్క లేదు. ఇన్నాళ్ళుగా మినుకు మినుకు మంటున్న ఆశాజ్యోతి పూర్తిగా ఆరిపోయింది. భవిష్యత్తు అంధకారంగా కనబడింది ఇంట్లోకి కూడాపోకుండా తిన్నగా కాళ్ళీడ్చుకుంటూ స్టేషన్‌కు పోయాడు. రామేశం స్టాల్లో ఓ మూల దిగులుగా కూర్చున్నాడు. రామేశానికి ఎవరూ లేరు. ఏన్నో ఏళ్ళు నాయర్‌దగ్గరే పని చేస్తున్నాడు.

"రామేశం–" పిలుపు కొత్తగా వుంది.

"నీకీవిషయం–" నాయర్ అర్థోక్తిగా అపాడు. "ఇప్పుడే తెలిసిందయ్యగారూ–"

"రామేశం! నిన్ను పొమ్మని చెప్పనికి నోరు రావటం లేదు. అయినా తప్పదు. నా భవిష్యత్తే నాకు స్పష్టంగా లేదు– ఏం చేద్దాం. అన్నీ ధైర్యంగా ఎదుర్కోవాలి. నీకు రావలసిన డబ్బులు తీసుకో–" ఈ మాటలంటున్నపుడు నాయర్ కళ్ళలో తిరిగిన కన్నీరు చూసి రామేశం తలవంచుకుని కన్నీళు తుడుచుకున్నాడు.

క్యాలెండర్ కాగితం తిరిగింది.

ఉదయం ఏడు గంటలు.

ప్రయాణీకు లెవ్వరూ లేరు. కట్టెల మోపులులేవు. పాలు పెరుగు బుట్టలులేవు. విద్యార్థుల్లేరు.

గేటు దగ్గర దిగులుగా నుంచున్న రాజన్న, సత్తెమ్మ, సింహాద్రి యింకా ఎందరో...

రైలు గర్వంగా వేగంగా వెళ్ళిపోయింది.

స్టాల్‌లో ఒంటరిగా నుంచున్న నాయర్ తన శూన్యపు దృక్కులతో స్టేషనంతా కలయ జూశాడు.

చిన్నబోయిన స్టేషను ఎంతో విర్జివంగా వుంది.